జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

గురువారం | 26 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 7



## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి):** హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం లోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులకు గాను ఎంతమంది హాజరయ్యారని డిఐఈవో ఎ.గోపాల్,పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీత, డిపార్ట్మెంటల్ అధికారి రమేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో

మిగతా 2 లో...



# అన్నిరంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలి

- బంజారాల సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రత్యేక దృష్టి
- సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అనుసరించాలి
- పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణలోని బంజారా కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,అన్నిరంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ హరిత హోటల్ పక్కన తెలంగాణ ప్రభుత్వం సద్గురుసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ 287వ జయంతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర జిల్లా గ్రంధాలయ సంస్థ

మిగతా 2 లో...



## సమస్యలపై వెంటనే స్పందించాలి

- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో వసూళ్లు చేస్తే కఠిన చర్యలు
- ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కేంద్ర కార్యాలయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు చాంబర్‌లో కార్పొరేటర్లతో సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారంపై దిశానిర్దేశం చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులుగా కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి రోజు సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు ఫ్లోర్ లీడర్ చాంబర్ ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సమస్యలను స్వయంగా విని వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని, స్పందనలో ఎలాంటి జాప్యం ఉండకూడదని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు

మిగతా 2 లో...

## అభివృద్ధే లక్ష్యం...

- రూ.2.30 కోట్ల పనులకు శ్రీకారం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి):** ఎన్నికల వరకే రాజకీయాలు, అభివృద్ధి విషయంలో మాత్రం పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 52వ డివిజన్ మరియు 6వ డివిజన్‌లలో సుమారు రూ.2.30కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వర్షపు నీటి పారుదల సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైనేజీ పరిస్థితులను స్వయంగా గమనించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అసౌకర్యం

మిగతా 2 లో...

## పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరింది

- పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం పెద్దాపురం, గూడెప్పాడ్, మల్కపేట గ్రామాలలో

మిగతా 2 లో...

# అన్నిరంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలి





(మొదటి పేజీ తరువాయి...)

చైర్మన్ బానోత్ రవిచందర్, మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ.. జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, బంజారా కులస్తులు భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు.రానున్న రోజులలో ప్రభుత్వం వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. సమావేశానికి ముందు సీతక్క బంజారా భాషలో మాట్లాడి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదువుతోనే ఏజాతి అయినా బాగుపడుతుందని, చదువు,ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని,అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని,సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని,గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు.ముందుగా ములుగు బంజారాల కుల పెద్ద పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ..బంజారాలకు మద్దిమడుగులో 20 ఎకరాల స్థలంలో గుడి నిర్మాణం కోసం కేటాయించినందుకు, ములుగు జిల్లా గట్టమ్మ వద్ద సుమారు 20 గుంటల స్థలం, ఆలయ నిర్మాణం కోసం పూర్తి సహకారాలు అందిస్తానని తెలిపినందుకు ములుగు జిల్లా బంజరాల తరపున ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పోరిక గోవింద్ నాయక్, పూజారులు రమేష్,గిరి మహారాజ్,కిషన్ మహారాజ్, ఐటిడిఏ అధికారి జనార్ధన్, రాహుల్,బంజార కులస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరింది



(మొదటి పేజీ తరువాయి...)

నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం, గుడెప్పాడు , మల్కాపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

(మొదటి పేజీ తరువాయి...)

ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ కోటేష్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా వడ్డేపల్లిలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను డీఐఈవో గోపాల్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## అభివృద్ధే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే నయీంనగర్ ప్రధాన నాలాకు అనుసంధానంగా ఉన్న కాలనీల నాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, డ్రైనేజీ నిల్వలు తరచుగా ఏర్పడకుండా సమయానుకూలంగా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు మెరుగుపడితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి అని అన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడ స్వాతి, చెన్నం మధు,మాజీ డిప్యూటీ మేయర్ అశోక్ రావు,డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్, శివాజీ నాయకులు బొమ్మతి విక్రమ్,సుగుణకర్ రెడ్డి,బాలు, దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశ్విన్ అధికారులు ఈ ఈ రవి కుమార్, డి ఈ సారంగం, ఏ ఈ హరి కుమార్ ,కాలనీ వాసులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## సమస్యలపై వెంటనే స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. ప్రస్తుతం అన్ని డివిజన్లకు పార్టీ భేదం లేకుండా బీఆర్ఎస్, బీజేపీ డివిజన్లకూ సమానంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలకు స్థానం లేదని, ప్రజలే ప్రాధాన్యం అని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల అమలుపై కూడా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పశ్చిమ నియోజకవర్గం పూర్తిగా పట్టణ పరిధిలో ఉండటంతో చాలా మందికి ఇంటి స్థలాలు లేక ఎంపిక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని వివరించారు. ఇంటి స్థలం ఉన్న అర్హులు తమ పత్రాలను వెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరూ డబ్బులు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు అడిగితే వారు ఎంతటి వారైనా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారికి ప్రోత్సాహక బహుమానం ఇవ్వడమే కాకుండా, డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్లతో కలిసి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు యాదవ్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, చీకటి ఆనంద్, మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవిపేటలో నర్సరీ పనులు ప్రారంభం



**వెంకటాపూర్ ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా బుధవారం నర్సరీ పనులను సర్పంచ్ బొమ్మకంటి వంశా వతి రమేష్ ఉపసర్పంచ్ కొండ తిరుపతిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాణ్యమైన విత్తనాలు నాటి,లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు.గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను అందించి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగరాజు, వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు రాధిక,భాస్కర్,వార్డ్ మెంబర్ కడివండి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు మధ్యల రమేష్, రంగిశెట్టి రవి,మడిపోజు రాజు,మడిపోజు మహేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రెండోవ రోజు అట్టహాసంగా గుడ్ మార్నింగ్ స్కూల్ లో అన్వల్ కల్చరల్ ప్రోగ్రాం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్వల్ కల్చర్ ప్రోగ్రామ్ రెండవ రోజు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో కల్చరల్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వారి నృత్యాలతో అలరించారు. విద్యాలయం స్థాపించి 32 సంవత్సరాలు నడుస్తున్న తరుణంలో ఈ కల్చరల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ ఎం ఎం శశి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ అందించడం మా పాఠశాల యొక్క బాధ్యతని విద్యార్థులకు మెరుగైన విద్య తో పాటు ఆటపాటలు కల్చరల్ ప్రోగ్రామ్ తో విద్యార్థులను ముందుకు తీసుకుపోవడమే తమ బాధ్యతని పేర్కొన్నారు.






# వర్ధన్నపేట మున్సిపాలిటీ ఉద్యోగులతో సమీక్షా సమావేశం





**వర్ధన్నపేట, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల సమస్యల పరిష్కారంపై మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో రెగ్యులర్ మరియు అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మురికి కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలను వేగవంతం చేయడం, వీధి లైటింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించడం వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశం అనంతరం అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి, వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, బానోత్ జ్యోతి, గుజ్జ వీరన్న, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, సిలువేరు కుమారస్వామి, తిరుపతి వాణి తదితరులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**ఆత్మకూరు, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి ):**మహిళా సమైక్య భవనానికి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి భూమి పూజ చేశారు. బుధవారం ఆత్మకూరు మండలం మల్కపేట గ్రామంలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు మహిళా సమైక్య భవనం కీలక వేదికగా నిలుస్తుందన్నారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 55 లక్షలతో సి 4సి రోడ్డు పనులు ప్రారంభం



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :**55 లక్షలతో సి సి రోడ్డు పనులు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు,ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు . మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం, గోగుపెల్లి గ్రామంలో 55 లక్షల రూపాయలతో మంజూరైన నూతన సిసి రోడ్ల పనులను ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.వెనుకబడిన గ్రామాలలో సీసీ రోడ్లు అధిక నిధులు మంజూరు చేస్తున్న మంత్రి సీతక్క .కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిటమట రఘు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్,వార్డు సభ్యులు ఈసం భిక్షపతి,దుబ్బాక రాకేష్ రెడ్డి,బైరెడ్డి మల్లారెడ్డి,గంట ఠాగూర్,కుంభం రాజేష్,పడిదల హనుమంతు, భరత్,గోగుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు సుంకరి సుధాకర్ రెడ్డి, ఈసం లక్ష్మణ్,మహేష్,పెంచికల రాంబాబు, బత్తుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

- లక్ష్య సాధనలో ముందుండాలని అధికారుల దిశానిర్దేశం



**గోవిందరావుపేట /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):**ములుగు జిల్లా గోవిందరావు పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జయరాజ్ అధ్యక్షతన సమీక్షసమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిపిల వారీగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, గ్రామశానిటేషన్ పరిస్థితులు, రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరంపై చర్చించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల్లో గోవింద రావుపేటమండలం ములుగు జిల్లాలో ముందువరుసలో నిలుపాలని ప్రత్యేక అధికారి స్పష్టంగా సూచించారు. ఉపాధి హామీ పథకం కింద లేబర్ రిపోర్టులు పెంచాలని ఈజీఎస్ సిబ్బందికిఆదేశాలు జారీ చేశారు.నర్సరీ పనులు సక్రమంగా నిర్వహించడంతో పాటు,పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఫైనల్ స్టేజ్‌లో ఉన్న ఇళ్లను వారం రోజుల్లో పూర్తి చేసి,ఫైనల్ పేమెంట్ దశకు తీసుకు వెళ్లాలని ఒక వారం గడువు విధించారు.లక్ష్యాల సాధన లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తేబాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ వరుణ్ కుమార్,ఎంఈఓ దివాకర్,ఏఈ హౌసింగ్ ఇషాక్ హుస్సేన్,ఇంచార్జి ఎపిఓ మనోహర్,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది,టిఏలు, ఎఫ్ఏలు,కంప్యూటర్ ఆపరేటర్లు హాజరై వివిధ అంశాలపై నివేదికలు సమర్పించారు.

## మైనార్టీ బాలికల గురుకుల విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ల పంపిణీ



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి ):**ములుగు జిల్లా వెంకటాపూర్ మైనార్టీ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థినులకు ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి.కోటి పరీక్షల నిమిత్తం ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ,,ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణులై మీరు చదివిన విద్యాలయానికి గురువులకు,తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామప్ప ట్రస్ట్ బోర్డు చైర్మన్ మిల్కూరి ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నోజు శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి జంగిలి రవి,కాంగ్రెస్ నాయకులు మిల్కూరి యుగందర్,రెడ్డి శ్రీధర్, గుర్రపు ప్రవీణ్,బైకని అచ్యుత్,అహ్మద్,సలీం పాల్గొన్నారు.<

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్ శ్రీనివాస్

**రాయపర్తి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. కాగా పరీక్షా కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ ముల్కలపల్లి శ్రీనివాస్ సందర్శించి కళాశాల అధ్యాపక బృందానికి సలహా సూచనలు అందించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలను రాయాలని కోరారు. కష్టపడి చదువుకొని వచ్చి పరీక్షలు రాసి వారి కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు త్రాగునీటి వసతి కల్పించాలని కోరారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు సమయపాలన పాటించాలని కోరారు. క్రమశిక్షణతో పరీక్షలు రాసి మంచి మార్కులతో గ్రేడ్ సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి సీనియర్ నాయకుడికి నివాళులు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి ):**వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటకు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మర్రి వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు శేర్ల అనిల్ కుమార్ వీరస్వామి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మర్రి వీరస్వామి అయోధ్య కర సేవలో పాల్గొన్నారు. మొదటి నుంచి పార్టీ మారకుండా కేవలం భారతీయ జనతా పార్టీలో కొనసాగుతూ తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఈ మధ్యకాలంలో ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తూ హఠాత్తుగా మృతిచెందారు. ఎవరైనా దాతలు వారికి తోచిన ఆర్థిక సహాయం అందించి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గుండు రాజు, బోయిని రాజు, బైరిశెట్టి రాజేష్, మండల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా

- ప్రజలకు విద్యుత్ సేవలు అందించాలి
- సేఫ్టీ అధికారి కె రాజు



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :**ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రజలకు విద్యుత్ సేవలు అందించాలి.ములుగు సేఫ్టీ అధికారి కె రాజు అన్నారు. ఏటూర్ నాగారం సబ్ స్టేషన్ బుధవారం సందర్శించారు.33/11కే వి ఏటూరునాగారం ఎస్ ఎస్ నందు డి ఈ టెక్ . సేఫ్టీ ఆఫీసర్ ములుగు సర్కిల్ కె. రాజు , డి ఈ ఆపరేషన్ ఏటూరునాగారం జే. పురుషోత్తం తో ఏటూరునాగారం సెక్షన్ స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, అందరూ తప్పనిసరిగా సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, లైన్స్ లో పని చేసినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ , ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వాడి ఏటువంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ అందించాలని పెప్ టాక్ ద్వారా సూచించారు. అదే విధంగా టెస్టర్ తప్పనిసరిగా వాడాలి అని అన్నారు. పిఎం జూగా ద్వారా .ఎస్ టీ.సామాజిక వర్గానికి అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ నెలలో 100 శాతం కలెక్షన్ కోసం కృషిచేయాలి అని తెలిపారు. విద్యుత్ కార్మికులు విద్యుత్ సంస్థ అందిస్తున్న సేవలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

# ఏవివి పాఠశాల విద్యార్థులకు అభినందన



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులైన అశ్విత్, సహస్ర మరియు లిఖిత లు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్షల్లో విజయం సాధించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి సంవత్సరానికి రూ. 12,000ల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ. 48,000/-ల ఆర్థిక సహాయాన్ని పొందుతారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏవివి విద్యా సంస్థల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి మరియు విద్యా సలహాదారులు వాసుదేవులు విద్యార్థులకు పుష్పగుచ్ఛములు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చందా శ్రీకాంత్, డా. భుజేందర్ రెడ్డి, వాసుదేవులు మాట్లాడుతూ ఈ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను పొంది జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. పాఠశాలలోని మిగతా విద్యార్థులు కూడా ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తి గా తీసుకొని పలు రంగాలలో కృషిచేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్ష యొక్క స్టడీ మెటీరియల్ను అందించిన సిరి చిట్ ఫండ్ యజమాని ఎల్లంకి రాజయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థు లు ఈ అద్భుత విజయం సాధించడం లో విశేష కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, విద్యా సలహాదారులు, ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి , రమాదేవి, వీరేశలింగం, మహేంద్ర నాథ్, నరసింహారెడ్డి, శైలజ, అనూష, పిఈటి రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి, విజేత మరి యు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పస్రా ఎస్సై తాజుద్దీన్



**గోవిందరావుపేట /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలకేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ జడ్పీటిసి వెంకటరామయ్యకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మండలకేంద్రానికి చెందిన మాజీ జడ్పీటిసి సభ్యుడు సూర వరపు వెంకటరామయ్య రోడ్డు దాటుతున్న క్రమంలో వేగంగా వచ్చిన బైక్ ఢీ కొట్టింది. దీంతో రోడ్డుపక్కన పడిపోయారు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పస్రా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై తాజుద్దీన్ ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వెంకట రామయ్యకు ధైర్యం చెప్పి రోడ్డు పక్కన సురక్షితంగా కూర్చో బెట్టారుతక్షణమే ఫస్ట్ ఎయిడ్ అందించి, పరిస్థితిని పరిశీలించిన అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమీప ఆసుపత్రికి తరలించారు. సమయ స్ఫూర్తితో స్పందించిన ఎస్సై తాజుద్దీన్ చర్యలను స్థానికులు అభినందించారు. ప్రమాద సమయంలో పోలీసుల చురుకైన స్పందన మరోసారి ప్రజల్లోవిశ్వాసాన్ని పెంచిందని పేర్కొన్నారు. ప్రమాదంపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## మున్సిపల్ కో-ఆప్షన్ నామినేటెడ్ పదవి క్రిస్టియన్ సమాజానికి కేటాయించాలి

- **ములుగు జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు రెవరెండ్ పైడిపల్లి ఎల్లేష్**



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** ములుగు మున్సిపాలిటీలో కో-ఆప్షన్ నామినేటెడ్ పదవిని క్రిస్టియన్ మైనారిటీ సమాజానికి కేటాయించాలని ములుగు జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు రెవరెండ్ పైడిపల్లి ఎల్లేష్ క్రిస్టియన్ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రస్థాయిలో గోనె సల్మాన్ రాజుకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. పట్టణ అభివృద్ధిలో క్రిస్టియన్ సమాజం కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, రాజకీయ పరంగా తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ పాలనలో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం ఉండాలని, ముఖ్యంగా మైనారిటీ వర్గాల కు అవకాశం కల్పించడం సామాజిక న్యాయం దిశగా ముందడుగు అవుతుందని పేర్కొన్నారు. కో-ఆప్షన్ సభ్యత్వం ద్వారా క్రిస్టియన్ సమాజ సమస్యలు, అవసరాలు నేరుగా మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు త్వరలోనే జిల్లా కలెక్టర్ మరి యు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం స్పందించి క్రిస్టియన్ వర్గానికి కో-ఆప్షన్ నామినేటెడ్ పదవిని కేటాయించాలని స్థానిక మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కి విజ్ఞప్తి చేశారు.

## జీడికల్ అంగడి వేలం 22 లక్షల మూడు వేలు

**లింగాల గణపురం, ఫిబ్రవరి, 25 (ప్రజాజ్యోతి):** మండలంలోని శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం జీడికల్ నందు గల స్వామి వారి అంగడి వేలం బుధవారం రోజున కలక్టర్ కార్యాలయం జనగామలో వేలం పాట లో 15 మంది సభ్యులు సీల్డ్ టెండర్ లో 4 బహిరంగ వేలం లో నిర్వహించారు అందులో ఆలూరు. ఓంకార్నాథ్ s/o రమేష్ కుషాయిగూడ వాస్తవ్యులు రూ.22,03,000/- రూపాయలకి అంగడివేలం దక్కించుకోవటం జరిగింది గత సంవత్సరం 14,52,000/- రూ రాగ 7,51,000/- రూ ఈ సంవత్సరం అదనంగా వచ్చాయని ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నికిల్, సిబ్బంది భరత్, మల్లేష్ జీడికల్ గ్రామ సర్పంచ్ కొండబోయినమమత, ఉప సర్పంచ్ గండబోయిన. నరేష్వార్డు మెంబర్లు నీలం పృధ్వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో వికలాంగ విద్యార్థులకు సరైన ఏర్పాట్లు చేయాలి



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో వికలాంగ విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీమ్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో ర్యాంపులు, వీల్‌చెయిర్ సదుపాయం, ప్రత్యేక కూర్చోవడానికి అనుకూలమైన బెంచీలు, శౌచాలయ సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు స్క్రైబ్ సౌకర్యం, అదనపు సమయం వంటి సౌకర్యాలు సరైన విధంగా అమలు కావాలని అన్నారు. కొన్ని పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల లోపం ఎక్కువగా ఉందని, అధికారులు పరిశీలనలు చేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సహాయక సిబ్బందిని నియమించాలన్నారు. విద్యా హక్కు ప్రతి విద్యార్థికి సమానమని, వికలాంగ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## అనారోగ్యంతో బిజెపి సీనియర్ నాయకుడు మృతి

- **పరామర్శించిన నాయకులు**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42 డివిజన్ రంగశాయిపేటకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు మద్రి వీరస్వామి మంగళవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, నాయకులు బక్కి రంజిత్ లు వీరస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్రి వీరస్వామి బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్న నాటి నుంచి నేటి వరకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ మారకుండా బిజెపిలోనే కొనసాగుతూ ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. ఆర్థిక సమస్యలు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం బిజెపి పార్టీ కోసం పనిచేశారన్నారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.



## బొల్లికుంట వాగ్దేవి కాలేజీలో ఘనంగా టెక్నో అండ్ కల్చరల్ ఫెస్ట్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):** నగరంలోని బొల్లికుంటలో గల వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 27 వరకు ఐదు రోజుల జాతీయ స్థాయి టెక్నో అండ్ కల్చరల్ ఫెస్ట్ "విద్యుతాన్ – 2కే 26" ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవంలో భాగంగా మూడవ రోజు బుధవారం కార్యక్రమాలు ఉత్సాహభరితంగా, సమన్వయంతో విజయవంతంగా పూర్తయ్యాయి. వేడుకలు మొదటి రోజు ఘనమైన ప్రారంభోత్సవంతో ఆరంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డా. కె. ప్రకాష్ విద్యార్థుల ఉత్సాహభరితమైన స్పందనపై ఆనందం వ్యక్తం చేస్తూ, తమ ప్రతిభను ప్రదర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విభాగాన్ని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. కె. తిరుపతి రావు అధ్యాపకులు, విద్యార్థుల సమిష్టి కృషిని ప్రశంసిస్తూ, ఇలాంటి సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నేర్చుకుంటూ, పోటీపడి ఎదగాలని ప్రోత్సహించారు. అకాడెమిక్ డీన్ డా. పి. శ్రీనివాసులు విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన పరిశోధనా దృక్పథాన్ని అభివృద్ధి చేసుకుని, ప్రాయోగిక జ్ఞానంపై దృష్టి పెట్టాలని సూచించారు. విభాగాధిపతి పి. పూర్ణచందర్ రావు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు గర్వం వ్యక్తం చేసి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈవెంట్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ వివిధ రాష్ట్రాలు, కళాశాలల నుండి 250కు పైగా నమోదులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు విద్యార్థి సమన్వయకర్తలు జి. విష్ణు వర్ధన్, ఎం. శశిధర్, కె. మనసా మరియు బి. సాత్వికలు విశేషంగా కృషి చేశారు. ప్రారంభోత్సవం అనంతరం మొదటి రోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ పై శిక్షణ నిపుణుడు నవాజ్ సయిద్ వర్క్‌షాప్ నిర్వహించి, ప్రాథమిక అంశాలు, పరిశ్రమ అవసరాలు, ప్రత్యక్ష అనువర్తనాలు మరియు భవిష్యత్ అవకాశాలపై వివరించారు. రెండవ రోజు నిర్వహించిన హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లో విద్యార్థులు మోడల్ అభివృద్ధి మరియు డేటా విశ్లేషణలో ప్రాయోగిక అనుభవాన్ని పొందారు. మూడవ రోజు హ్యాకథాన్, ఐడియాథాన్ మరియు ప్రాజెక్ట్ ఎక్స్‌పో కార్యక్రమాలు నిర్వహించబడగా, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు పి. తనుజా మరియు శ్రీమతి కె. శ్రావణి సమన్వయంతో విజయవంతంగా సాగాయి. ఈ విధంగా మూడవ రోజు విజయవంతంగా పూర్తవడం ఐదు రోజుల వేడుకలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచి, విభాగం, అధ్యాపకులు, విద్యార్థులు మరియు యాజమాన్యం యొక్క సమిష్టి కృషిని ప్రతిబింబించింది.

# చెత్త తరలింపు వాహనాలు సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుకోవాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- బాలసముద్రంలోని ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** చెత్త తరలింపు వాహనాలు నిర్దేశిత సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. బుధవారం హన్మకొండలోని బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి వాహన మరమత్తుల తీరుతో పాటు తడి పొడి చెత్త సేకరణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ కు చేరే స్వచ్ఛ ఆటోలు వాహనాలు తడి పొడి చెత్తను వేరుగా తీసుకు వస్తున్నాయా? అని అడిగి తెలుసుకొని ఎన్ని వాహనాలు మరమ్మత్తులు చేపట్టుటకు షెడ్ లో ఉన్నాయన్న కమిషనర్ కాంపాక్టర్ ల స్థితిగతులను ఈఈ ను అడిగి తెలుసుకున్నారు. తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని ఆయా చెత్త సేకరణ వాహనాలు ఏ ప్రాంతాల్లో సేకరణ జరుపుతున్నాయని, ఏ సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుతున్నాయని, చెత్త తరలింపు ట్రాక్టర్లు జే సి బి ల తో పాటు వివిధ శానిటేషన్ వాహనాల కదలికల గురించి ఏం హెచ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు మాధవి లత, మహేందర్, డి ఈ రాజ్ కుమార్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి సి బస్‌లో గుడుంబా తరలింపు

- పోలీస్ ల అదుపులోకి మహిళ
- ఎస్ ఐ తాజుద్దీన్



**గోవిందరావుపేట /ములుగు స్టాఫ్ రిపోర్టర్ :** హన్మకొండ నుండి ఏటూర్ నాగారం ప్రయాణిస్తున్న సూపర్ లెగ్సరీ ఆర్ టి సి .బస్‌లో అక్రమంగా గుడుంబా తరలిస్తున్న మహిళను గుడుంబా సంచిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన పసర స్థానిక బస్ స్టాండ్ వద్ద చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, పసర ఎస్‌ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్న ఓ మహిళను తనిఖీ చేయగా, ఆమె వద్ద నుంచి గుడుంబా సాచీలు స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా మద్యం రవాణా చేస్తున్నందుకు ఆమెను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. స్వాధీనం చేసిన గుడుంబాను పోలీస్ స్టేషన్‌కు తరలించి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.అక్రమ మద్యం తయారీ, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- మంత్రి సీతక్కకు సర్పంచ్ కావిరి అర్జున్ వినతి పత్రం అందజేశారు



**ఏటూరునాగారం ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** మండలంలోనీ రోహిర్ గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణానికి మంజూరు ఇవ్వడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని రోహిర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కి కార్యాలయం లేక పోవడం తో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నందున నూతన భవనం నిర్మాణానికి తక్షణ మంజూరు ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను తగ్గించడంతో పాటు పర్యావరణ హిత చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు కొత్త పైపులైన్‌లు, నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా సైడ్ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు మౌలిక వసతులు అందించడంలో సహకరించాలని మంత్రి సీతక్క నీ కోరినట్లు తెలిపారు.

## శ్రీ నేతాజీ పాఠశాలలో ఘనంగా ఆర్ట్, క్రాఫ్ట్ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి25:** గణపురం మండలంలోని బస్వరాజు పల్లి లోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్ట్, క్రాఫ్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్కేజీ యూకేజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు స్వయంగా తయారుచేసిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులను ఈ సందర్భంగా ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎల్ కేజీ, యూకేజీ స్థాయి నుండి అన్ని అంశాల పట్ల అవగాహన కల్పించేందుకే క్రాఫ్ట్, ఆర్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని సాంబయ్య యాదవ్ అన్నారు. చిన్నారులు తయారుచేసిన వస్తువులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## "ప్రధానమంత్రి కృషి సించా యోజన ప్రతి చుక్కకు ఎక్కువ పంట"

- బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ మహమ్మద్ రఫీ





**మహాముత్తారం,ఫిబ్రవరి 25. ప్రజాజ్యోతి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వాటా తో నడుస్తున్న "ముక్తేశ్వర్ – చిన్న కాళేశ్వరం" ప్రాజెక్టు నత్త నడకల సాగుతున్న పనులతో ఈ ప్రాంత ప్రజల కల నెరవేరింది ఎపుడనిబిజెపి జిల్లా నాయకులు డాక్టర్ మహమ్మద్ రఫీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటారం రెవిన్యూ డివిజన్ పరిధిలోని మహాదేపూర్. కాటారం. మహాముత్తారం. మల్హర్. మండలాల్లో 45.000 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీరు పంపిణీ చేయాలని లక్ష్యంతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన చేశారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జులై –1–2015 ప్రారంభించబడిన ప్రధానమంత్రి కృషి చించా యోజన ( PMKSY ) వ్యవసాయ నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం హామీ ఇవ్వబడిన నీటిపారుదల కవరేజ్ ( "హర్ కేట్కో పాని" ) విస్తరించడం మరియు నీటి సంరక్షణ పెంచడం ( "డ్రాప్ మోర్ క్రాఫ్" ) లక్ష్యంగా పెట్టుకొని ఉత్పాదకత మరియు రైతు ఆదాయాన్ని పెంచడానికి నీటి వనరుల అభివృద్ధి పంపిణీ మరియు క్షేత్ర అనువర్తనాన్ని కవర్ చేస్తే "ఎండ్ టు ఎండ్" విధానం. అంటే "ప్రతి చుక్కకు ఎక్కువ పంట" PMKSY స్కీం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల్లో అమలు చేస్తున్న చిన్న ప్రాజెక్టులకు ఆదివాసీ ప్రాంతాల్లో కేంద్రం 90% నిధులు అందజేస్తుంది.మిగతా 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది . మిగతా ప్రాంతాల్లో 60–40 శాతంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తుంది. రైతులు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుంది( దేశాభివృద్ధికి రైతు వెన్నుముక). అనే ఆలోచన విధానంతో కేంద్ర ప్రభుత్వం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపి అన్ని అనుమతులు ఇచ్చి ఆర్థిక సహాయం మంజూరు చేసి. ఈ ప్రాజెక్టుకు సవివర ప్రాజెక్టు నివేదిక (DPR) కు సాంకేతిక సలహా డైరెక్టరేట్లన్నీ ఈ డిపిఆర్ లను ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆమోదించడం జరిగింది.ఈ ప్రాజెక్టు పూర్తిగా ఆదివాసి ప్రాంతంలో ఉండడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కూడా చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం సరైన శ్రద్ధ పెట్టి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తిచేస్తే మహాదేవపూర్. పలిమెల. కాటారం. మహాముత్తారం. మలహర్రావు. మండలాల 63 గ్రామాలలోని సుమారు 45,000 వేల ఎకరాలకు సాగునీరు త్రాగు నీరు కింద 4.5 TMC లక్ష్యం . 0.5 అర టీఎంసీ నీటిని తాగునీటి కోసం వినియోగించుకునేందుకు లక్ష్యంగా చేసుకున్నారు. అభివృద్ధికి నోచుకోని మహాదేవపూర్. పలిమెల మండలాల్లో 10,077 ఎకరాలు కాటారం మండల పరిధిలో 26.815 ఎకరాలు. మహాముత్తారం మండల పరిధిలో 6,762. ఎకరాలు మలహర్రావు మండల పరిధిలో 1, 626. ఎకరాలకు .తదితర మండలాల చెరువులకు మండలాల ప్రజలకు. ఎంతో ముఖ్యమైన ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం చాలా బాధాకరం.సోమవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో అంచనా వ్యయాన్ని మంత్రివర్గం ఆమోదించకపోవడం నిర్లక్ష్య ధోరణి అద్దం పడుతుంది. మారుమూల ప్రాంతాము అభివృద్ధి చెందడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇష్టం లేదా అని బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రశ్నించారు.

## నిరుపేద యువతికి అండగా చెల్పూర్ గ్రామస్థులు

- వివాహ వేడుకకు ఆర్థిక సాయం



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి25:** గణపురం మండలం చెల్పూర్ లో నిరుపేద అనాథ యువతి వివాహానికి గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్ దాతలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పాపయ్యపల్లెకు చెందిన నిరుపేద అనాథ యువతి శీలం సంధ్య వివాహం రాకేష్ తో ఘనంగా జరిగింది.వివాహ కార్యక్రమానికి చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ యువత హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కుల, మతాలకు అతీతంగా చెల్పూర్ గ్రామం ఎల్లప్పుడు ముందుంటుందని సర్పంచ్ పేర్కొన్నారు.వధూవరులకు ఆశీర్వాదాలతో పాటు ఆడపడుచు కట్నం కింద సర్పంచ్ కావటి రజిత రవీందర్ 50 కిలోల బియ్యం రూ.2,000 నగదు అందజేశారు.ఈ సందర్భంగా ఇతర దాతలు అందజేసిన విరాళాలు ఉపసర్పంచ్ పొనగంటి మలహాలరావు రూ.1,000.14వ వార్డ్ సభ్యురాలు రూపిరెడ్డి సులోచన రాజిరెడ్డి రూ.1,000.9వ వార్డ్ సభ్యుడు తీగల శ్రీకాంత్ రూ.1,000.7వ వార్డ్ సభ్యురాలు ముగులోజు లావణ్య రవీందర్ రూ.1,000.1వ వార్డ్ సభ్యుడు గండ్రోత్ రవీందర్ రూ.500 సూరినేని సంపత్ రావురూ.1,000 పిన్నింటి తిరుపతి రావు రూ.1,000 ఓనపాకాల రాజేంద్ర ప్రసాద్ (వీఆర్) రూ.1,000 గిద్దమర్రి సుధాకర్ రూ.500 ఆవుల మొండి రూ.500 పల్లపాటి స్వామిరావు రూ.500 నేరేళ్ల శ్రీనివాస్ రూ.500 నేరేళ్ల ఓదెలు చిన్ని రూ.500 దుప్పటి ప్రవీణ్ (అడ్వకేట్) రూ.500 సముద్రాల జంపయ్య రూ.500 బేరెల్లి నరేష్ రూ.500 దారకొండ శంకర్ (కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు) రూ.500 మొత్తం రూ.14,000 నగదు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దారకొండ నాగరాజు, పొనగంటి సతీష్, పెరుక మనోహర్, పొనగంటి స్వామి, దుప్పటి కృష్ణ, సుధాకర్ (ఆర్ ఎంపీ), చెంచు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు గ్రామస్థులు కలిసి నిరుపేద అనాథ యువతి వివాహానికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల నిరసన

- సిపిఎస్ రద్దు, ఉద్యోగుల పెండింగ్ 'డి ఎ' వాయిదాలు వెంటనే చెల్లించాలని డిమాండ్





**ఖానాపురం / ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి )** ఖానాపురం మండలం బుధరావు పేట జడ్.పి.హెచ్.ఎస్ లో స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలలో మధ్యాహ్నకాల నిరసన చేపట్టాలని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల శాఖ అధ్యక్షుడు గుగులోతు సుధాకర్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన దీవెలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రస్తుత అవి 70 కి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఈ నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని (OPS) అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నూతనంగా తీసుకొని వస్తున్నటువంటి హెల్త్ కార్డులలో రిటైర్డ్ అయినటువంటి సిపిఎస్ ఉద్యోగులకు చేరే అవకాశం లేకపోవడం కూడా బాధాకరం అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని రిటైర్డ్ అయిన సిపిఎస్ ఉద్యోగులకు పెన్షనర్లుగా గుర్తిస్తూ వారికి కూడా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ZPHS దబ్బీర్ పేట ప్రధానోపాధ్యాయుడు బి. వెంకట రామ్, జడ్పిహెచ్ఎస్ బుధరావుపేట కాంప్లెక్స్ హెచ్ఎం ఆరిఫ్ హుస్సేన్, భాస్కర్,లింగమూర్తి, ఈక లక్ష్మయ్య, విజయ్ స్వప్న,శీలం మల్లయ్య, సురేష్, నాంపల్లి రాజశేఖర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కారు డ్రైవ్ చేసే వారు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవ్ చేయండి

- కారు డ్రైవర్ల కు పువ్వులు ఇచ్చి అవగాహన కల్పిస్తున్న చెన్నారావుపేట పోలీసులు.



**చెన్నారావుపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో కారు తోలే ప్రతి ఒక్కరూ సీటు బెల్టు పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని పూల బొకేలు ఇస్తూ అవగాహన కల్పిస్తున్న పోలీసులు. ఈ సందర్భంగా చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ... రోడ్డుపై డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవడం వలన జరగకూడని ప్రమాదాలు జరిగిన ప్రాణాప్రాయం నుండి బయటపడటం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవ్ చేసి రోడ్లపై సురక్షితమైన ప్రయాణం చేసి జాగ్రత్తగా ఇల్లు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారు డ్రైవర్స్, ఓనర్లు మరియు ప్రయాణికులు జమీదార్ ఇస్తారు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం


- వెల్దండ రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతం
- కొమురవెల్లి దేవ స్థానం కమిటీ చైర్మన్ గంగం నరసింహ రెడ్డి



**తరిగొప్పుల ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో ముందస్తుగా ఎండలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వేసిన పంటలు ఎండిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో, రైతు బిడ్డగా స్పందించిన జనగామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు నర్మేట మండలంలో కీలక నిర్ణయం తీసుకోబడింది. ఈరోజు నర్మేట మండల పరిధిలోని వెల్దండ రిజర్వాయర్ నుండి నర్మేట, అమ్మపురం, అక్కరాజుపల్లి, తరిగొప్పుల గ్రామాల రైతుల కోసం సాగునీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. ముందస్తు ఎండల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న ఈ సమయంలో వారి పంటలు ఎండిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో వెంటనే నీటిని విడుదల చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం" అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి భుక్య జయరాం నాయక్, మండల అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య గౌడ్, వెల్దండ గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్దమత్రి నర్సింహులు, సీనియర్ నాయకులు మంకెన మోహన్ రెడ్డి, ఉమాకర్, మధుసూదన్ రెడ్డి, మునీ మోహన్ రెడ్డి, యాదగిరి, బిల్యా నాయక్, నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం పట్ల గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నాయకులు స్పష్టం చేశారు.

## మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీలు





**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి ):** నగరంలోని మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధి పాపయ్యపేట చమన్ ప్రాంతంలో భారీ చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంట్లో దుండగులు చొరబడి సుమారు రూ. 2.10 లక్షల విలువైన సొత్తును అపహరించిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక నివాసి, స్వర్ణకారుడు తంగెళ్లపల్లి రవీందర్ రావు తన కోడలి ప్రసవం నిమిత్తం ఈనెల 19న ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లారు. మంగళవారం ఆయన తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోని పని డెస్క్ నుంచి 3.5 తులాల బంగారం (గొలుసు, ఉంగరం, కమ్మలు), అర కిలో వెండి మరియు రూ. 10,000 నగదు చోరీకి గురైనట్లు బాధితుడు గుర్తించారు. బుధవారం బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### ››› ఎస్ఎస్‌కె సేవాసమాజ్ ప్రాంతంలో...

మట్టేవాడ ఎస్ఎస్‌కె సేవాసమాజ్ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున ఒక ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితురాలు దాస విజయ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం ఆమె వాకింగ్‌కు వెళ్ళిన సమయంలో, గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి 2 తులాల బంగారు పుస్తెల తాడు, ఒక రియల్ మీ మొబైల్, మరియు రూ. 2,500 నగదు అపహరించాడు. దొంగిలించబడిన సొత్తు విలువ సుమారు రూ. 99,500 ఉంటుందని అంచనా. బాధితురాలి ఫిర్యాదు మేరకు మట్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కాలువల్ని కబ్జా చేసి...

# రైతుల్ని ఎండబెడుతున్నారు !

- పర్వతగిరి మండలంలో ఎస్సారెస్పీ పిల్ల కాలువలపై మహాదందా







**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల పరిధిలోని ఏ.బి తండా చెరువు , కొమ్ము తండా రెవెన్యూ పరిధిలో ఎస్సారెస్పీ పిల్ల కాలువలు కొందరు వ్యక్తులు స్వలాభం కోసం అక్రమాలకు తెర లేపారని రైతులు ఘాటు ఆరోపణలు చేస్తున్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన కాలువలనే పూడ్చేసి, మట్టితో మూసివేసి, భూములు చదును చేస్తూ బహిరంగంగా దందా సాగిస్తున్నారని మండిపడుతున్నారు. కొంతమంది తమ భూమిలో నుంచి వెళ్లే కాలువను పూర్తిగా పూడ్చేసి, వేరే దారి నుంచి తీసినట్టు రికార్డులకే మోసం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో కాలువల సహజ ప్రవాహం అడ్డుకుపోయి, వందల ఎకరాల వ్యవసాయ భూములకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులే మౌనంగా ఉంటే, అక్రమార్కులకు అండదండలు ఉన్నాయా? అనే అనుమానాలు గ్రామాల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా, అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా రూ.2,11,370 వ్యయంతో అభివృద్ధి చేసిన ఎర్రగట్టుకుంటకు రావాల్సిన పిల్ల కాలువను కూడా ఆక్రమించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. పొలాలకు రావాల్సిన నీటిని మధ్యలోనే మళ్లించి, రైతులను ఉద్దేశపూర్వకంగా ఎండబెట్టే కుట్ర జరుగుతోందని వారు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని వ్యక్తిగత లాభాల కోసం నాశనం చేయడం మహా నేరమని రైతులు స్పష్టం చేస్తున్నారు. తక్షణమే రెవెన్యూ, నీటిపారుదల శాఖలు రంగంలోకి దిగి కాలువలను పూడ్చిన వారిపై తగిన చర్యలు తీసుకొని కాలువలను పునరుద్ధరింప చేయాలని రైతులు వేడుకున్నారు.

# మిస్టరీగా మారిన దొంగతనం

- చెమటలు పట్టించిన బంగారం! చీరల మడ తల్లోనే దొరికిన వైనం!
- వృద్ధురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.
- బీరువాలోనే గొలుసులు గుర్తింపు.. ఊపిరి పీల్చుకున్న బాధితులు.





**చెన్నారావుపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

అర్ధరాత్రి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి.. బీరువాలో చూడగా నగలు కనిపించలేదు.. ఇంకేముంది దొంగలు పడ్డారన్న భయంతో ఆ కుటుంబం వణికిపోయింది. కానీ సీన్ కట్ చేస్తే.. పోలీసులు వచ్చి తమదైన శైలిలో వెతకగా అసలు విషయం బయటపడింది. పోయిందనుకున్న బంగారం బీరువా లోనే సురక్షితంగా దొరకడంతో కథ సుఖాంతమైంది.అసలు ఏం జరిగిందంటే? చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన చీకటి కమలమ్మ మంగళవారం తెల్లవారుజామున నిద్రలేచి చూసేసరికి ఇంటి తలుపులు తీసి ఉన్నాయి. ఆందోళనతో బీరువా తెరిచి చూడగా, దాచుకున్న బంగారు గొలుసులు కనిపించలేదు. ఎవరో దొంగలు దోచుకెళ్లారని భావించిన ఆమె, వెంటనే కుమారుడు రమేష్‌కు సమాచారం అందించింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు.ఫిర్యాదు అందిన వెంటనే నెక్కొండ సీఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కమలమ్మ ఇంటికి చేరుకున్నారు. దొంగలు ఎలా వచ్చి ఉంటారనే కోణంలో తనిఖీ చేస్తూనే, బీరువాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసుల అనుమానం నిజమైంది. కమలమ్మ భద్రంగా దాచాననుకున్న బంగారు గొలుసులు.. బీరువాలోని చీరల మడతల మధ్యే చిక్కుకుని ఉన్నాయి. పోలీసులు వాటిని తీసి బాధితులకు అప్పగించడంతో కమలమ్మ పోయిందనుకున్న బంగారం దొరకడంతో ఆనందంతో ఊపిరి పీల్చుకొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు కీలక సూచనలు చేశారు.వేసవి కాలం వస్తోంది, గాలి కోసం తలుపులు తెరిచి ఉంచి ఆరుబయట నిద్రపోవడం ప్రమాదకరం. విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి,ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాల నివారణకు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ రాజేష్‌రెడ్డి కోరారు.

## చెల్పూర్ పాపయ్యపల్లెలో అనాథ యువతి వివాహానికి కేటిపిపి మహిళలో సాయం




**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి25:** గణపురం మండలంలోని చెల్పూర్ పాపయ్యపల్లెలో శీలం సంధ్య అనే అనాథ యువతి వివాహం సందర్భంగా కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కే టిపిపి ఆడబిడ్డలు బుధవారం అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు వివాహానికి అవసరమైన వంటసామగ్రి, దుప్పట్లు, చీర సారెలు, అలాగే కొంత నగదు రూపంలో సహాయం అందించి మేనమామలు అండగా నిలిచిన విధంగా సాయాన్ని అందజేశారు. అనంతరం నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.సహాయం అందించిన జెన్ కో ఆడపడుచులకు వధువు ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపింది.మహిళలు ఒకటిగా కలిసి ఇలాంటి సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని గ్రామస్థులు అభినందించారు.ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్
- అప్పయ్యపల్లిలో గ్రామసభ



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి25:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నిహారిక హాజరయ్యారు.సభ ప్రారంభంలో సర్పంచ్ గ్రామంలో ఉన్న సమస్యలను వార్డు సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై చర్చించి కొన్ని అంశాలపై తీర్మానాలు ఆమోదించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చి అప్పయ్యపల్లిని ఉత్తమ, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధి పార్టీలకు అతీతంగా జరగాలని, ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన సూచనలు, సలహాలు అందించాలని వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ సభకు విచ్చేసిన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనిపర్తి వినయ్ కుమార్, కార్యదర్శి చంద్రగిరి రాకేష్, వార్డు సభ్యులు ఒంటేరు రమ్య, ఎలుకపెల్లి సంధ్య, కొప్పుల దేవేందర్, పిల్లి సప్న, బుర్రి నరేష్, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్ఎమ్, ఆశా వర్కర్, కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

- వార్డు సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే లక్ష్యమని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి తో కలిసి వార్డులో ఉదయం పర్యటించిన చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్దలు శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నేడు ఉదయం 4వ వార్డులో పర్యటించి వార్డు సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు, వార్డులో లీకైన మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్ చేయించి వార్డు ప్రజలకు నీరు అందించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని అదేవిధంగా వరమ్మతోట లోని నల్లాల బావిని శుభ్రం చేయించి వార్డు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో వార్డులో ఇటివలే బోర్లు వేయించడం జరిగిందని అదే విధంగా సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, తోపాటు వార్డుకు అవసరమైన పనులను ముందుండి చేయించి వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్,ఏ ఈ కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి, ముత్తినేని వెంకన్న, పొన్నాల మనీషా-ప్రకాష్, బాణాల ప్రసన్న-శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచినీళ్ళ నాగరాజు, బీరం రవీందర్ రెడ్డి, ముత్యాల సాంబయ్య, బీరం భాస్కర్ రెడ్డి, జన్ను మురళీ, ఎదరబోయిన రాజేందర్, ప్రశాంత్, సదానందం, కృష్ణమూర్తి, సద్దాం, సుధాకర్, రాజకుమార్, రాములు, వాటర్ మ్యాన్ శ్రీనివాస్, జవాన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాముడా ఆడుతున్న చిన్నారులతో ముచ్చటించిన ఎస్ఐ రాజేష్ రెడ్డి

- ఆనందోత్సవాలలో చిన్నారులు.



**చెన్నారావుపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో బుధవారం నాడు కామ్ముడా ఆడుతున్న చిన్నారులతో కాముడ పాటలు పాడించుకొని ఆనంద ఉత్సవాల్లో తేలియాడుతూ చిన్నారులతో ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాముడు ( కామ దహనం) హోలీ పండుగలో భాగంగా జరుపుకునే ఒక ముఖ్యమైన ఆచారం తెలంగాణ గ్రామాలలో ఉందని ఈ యొక్క పండగ పాల్గుణ పౌర్ణమి నాడు రాత్రి కాముని దానం చేస్తారు. ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి కామదేవుడిని శివుడు దాహనం చేసిన రోజు హోలీ పండుగ జరుపుకుంటారన్నారు.అనంతరం ఆటలాడుకునే పిల్లలకు తోచినంత ఆర్థిక సహాయం చేయడంతో పిల్లలు ఆనందోత్సవాలతో థాంక్యూ సార్ అని చెప్పి వెళ్లడం జరిగింది.

## పర్వతగిరిలో ప్రశాంతంగా ఇంటర్ మొదటి రోజు పరీక్షలు

- - విద్యార్థుల్లో ఉత్సాహం - కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి ):** పర్వతగిరి మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం నుంచే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకుని పరీక్షలు రాశారు. పరీక్ష ప్రారంభానికి ముందే కేంద్రాల వద్ద అధికారులు భద్రతా ఏర్పాట్లు చేశారు. హాల్ టికెట్లు పరిశీలించి మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు, విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ నిర్వహించారు.విద్యార్థులు మొదటి రోజు పరీక్షను ఆత్మవిశ్వాసంతో రాశామని తెలిపారు. ప్రశ్నాపత్రం సులభంగానే ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.తల్లిదండ్రులు కేంద్రాల వద్ద వేచి ఉండగా, పరీక్ష ముగిసిన అనంతరం విద్యార్థులు సంతృప్తిగా బయటకు వచ్చారు. పరీక్షలు సజావుగా సాగేందుకు సహకరించిన అధికారులకు స్థానికులు అభినందనలు తెలిపారు.